RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 86 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 18 బుధవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ సేవలు అమోఘం:మండల విద్యాధికారి



కొల్లాపూర్ జూన్ 17 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండలంలోని దొండయిపల్లి గ్రామంలో ఉదయం ప్రాథమిక పాఠశాల సందర్శించడం జరిగింది. పాఠశాలలో పెను మార్పులు అగుపడ్డాయి. ఈ విద్యా సంవత్సరం నూతనంగా 25 అడ్మిషన్లు వచ్చాయి. అందులో చాలామంది ప్రైవేట్ స్కూలుకు వెళ్తున్న విద్యార్థులు కూడా ఇక్కడ జాయిన్ అయ్యారు. ఒక చిన్న గ్రామంలో 25 కొత్త అడ్మిషన్లు అంటే చాలా గొప్ప విషయం. అలాగే స్థానిక రాజశేఖర్ రెడ్డి అనే దాత ద్వారా స్కూల్ కి పెయింటింగ్ వర్క్ నడుస్తున్నది. అది పూర్తయితే బడి పూర్తిగా రంగుల హరివిల్లు మాదిరిగా మారనున్నది. చాలా శ్రమపడి ఈ వేసవిలో బడిలో 'సమ్మర్ క్యాంపు' నిర్వహించారు. సమ్మర్ క్యాంపు నిర్వహణ మరియు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ కి గ్రామంలో ఉన్న గౌరవఅభిమానాల ఫలితమే నూతన విద్యార్థుల సంఖ్యలో ఇంత గణనీయమైన పెంపుదల, పాఠశాల ఆవరణ కూడా పెద్దపెద్ద వృక్షాలతో అహల్లాదకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ కి, వారి సహచర ఉపాధ్యాయులు వెంకటేష్ కి అభినందనలు. కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం సహకారంతో శంషాబాద్ సమగ్ర అభివృద్ధి -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్-

- గొల్లపల్లి 9వ వార్డులో 25 లక్షలతో తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్, జూన్ 18(నగరనిజం ప్రతినిధి):యువ నాయకుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో శంషాబాద్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 50 శాతం మేర పూర్తి చేయడం జరిగిందని, రాబోయే మూడేళ్లలో మిగతా హామీలన్నీ పూర్తి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. మంగళవారం నాడు రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని గొల్లపల్లి 9వ వార్డులో 25 లక్షల వ్యయంతో తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... జీవో ట్రిబుల్ వన్ నిబంధనల కారణంగా శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలం ఆశించిన స్థాయిలో అభివృద్ధి సాధించలేదని అభిప్రాయపడ్డారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగీర్, ఇతర ప్రాంతాలు ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ జీవో 111 నిబంధనల కారణంగా శంషాబాద్ ప్రాంతం అభివృద్ధికి అవరోధంగా మారిందని పేర్కొన్నారు. జీవో 111 నిబంధనల ఫలితంగా శంషాబాద్ ప్రాంతానికి ఆశించిన స్థాయిలో నిధులు సమకూరడం లేదని ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ యువ నాయకుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో శంషాబాద్ ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల తో పాటు మున్సిపల్, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివరించారు. ప్రజలకు హామీ ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 50 శాతం పూర్తి చేయడం జరిగిందన్న ఆయన.... రాబోయే మూడేళ్లలో మిగతా హామీలన్నింటిని పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. శంషాబాద్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం అంచలంచలుగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చే బాధ్యత తమపై ఉందన్నారు. గత ప్రభుత్వం తరహాలోనే రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రచిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివరించారు. రాబోయే మరో మూడు, నాలుగు ఏళ్లలో మరింతగా అభివృద్ధి పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా సన్మానించిన నేతలు

వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం గొల్లపల్లి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను పార్టీ సీనియర్ నాయకులు కొడిగంటి చంద్రారెడ్డి, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ జిట్టే సిద్దులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీసీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా, కొడిగంటి చంద్రారెడ్డి, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, కమీషనర్ సుమన్ రావు, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,గొల్లపల్లి మాజీ సర్పంచ్ జిట్టే సిద్దులు, మంచాల గణేష్, కొడిగంటి ప్రశాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి,చెన్నం సతీష్, శేఖర్, రవీందర్, ప్రవీణ్, కొండ గణేష్ గౌడ్ (న్యాయవాది), చాకలి యాదయ్య, వెంకటేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి

- తహశీల్దార్ గోపాల్



కందుకూరు,జూన్ 17 (నగర నిజం ): భూభారతి ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని కందుకూరు తహశీల్దార్ గోపాల్ అన్నారు. మంగళవారం నేదునూరు గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ గోపాల్ మాట్లాడుతూ,రైతుల కోసం రాష్ట్రా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని,ఈ చట్టం ద్వారా రైతుల సమస్యలు ఏవైన ఉంటే పరిష్కారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సు అక్బర్జా రెవేన్యూ పరిధిలో రైతుల నుండి విరాసత్వం,విస్తీర్ణం మిస్సింగ్ సమస్యలు, పాసుబుక్కుల సమస్యల మీద దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. అదేవిదంగా ఈ నెల18న ఆల్లీఖాన్ పల్లి రైతులు పాల్గొనాలని 19న నేదునూరు గ్రామ రైతులు పాల్గొనాలని తహసీల్దార్ గోపాల్ గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సురేందర్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్,ధరణి విజయ్, కందుకూరు మండల మాజీ వైస్ ఎంపిపి గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి,కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఎండి. అఫ్జల్ బేగ్,మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ డైరెక్టర్ పుష్ప దర్శన్,గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.బాబు,గడిగె రాములు,కే. మహేష్,ఏ పాండు,ఇంద్రమ్మ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి,గ్రామ రైతులు దుడ్డు కృష్ణ,ఛాకలి బిక్షపతి,యాదగిరి రెడ్డి,బి.గణేష్,గ్రామ రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అడివి అజిలాపూర్ అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం





జూన్ 17,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం అడవి అజిలాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం రోజు మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాలను చెత్తో దిద్దించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గీత కుమారి,ప్రధానోపాధ్యాయుడు హరీష్ రెడ్డి,భీమ్ సింగ్,విజయలక్ష్మి, ఆశ,అంగన్వాడి కార్యకర్తలు మరియు పిల్లల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- తొండుపల్లి లో 35 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన 11వ వార్డు మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్





రాజేంద్రనగర్, జూన్ 17(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన తమ ధ్యేయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రకటించారు. శాశ్వత ప్రాతిపదికన శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు అంతర్గత డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతోందని ఆయన వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి 11వ వార్డులో 35 లక్షలతో తలపెట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణం పనులకు మంగళవారం నాడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 11వ వార్డు మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. శంకుస్థాపన అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..... మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి 11 వ వార్డులో 35 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం త్వరలోనే నిధులు చేస్తామని ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు కౌన్సిలర్లు, పాలకవర్గం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నట్లు చెప్పారు. సమస్యలన్నీ ఒకేరోజు పరిష్కరించడం అసాధ్యమన్న ఆయన... ప్రాధాన్యత క్రమంలో ఒక్కో సమస్యను పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. త్వరలోనే తొండుపల్లిలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు.

- ఎమ్మెల్యేకు పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు

తొండుపల్లి లోని 11 వ వార్డులో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం అడిగిన వెంటనే 35 లక్షల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు స్థానిక మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం అదనంగా మరో 15 లక్షలు మంజూరుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అంగీకరించడం పట్ల లావణ్య శ్రీనివాస్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేదునూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ ప్రెసిడెంట్ గా మాలగల మహేందర్



- మాన్యగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ ప్రెసిడెంట్ గా వరికుప్పల శివకుమార్ లు ఎన్నిక

కందుకూరు,జూన్ 17 (నగర నిజం ) :కందుకూరు మండలం నేదునూరు గ్రామం మన్నెగూడలో కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. నేదునూరు గ్రామ యూత్ ప్రెసిడెంట్ గామాలగల మహేందర్,వైస్ ప్రెసిడెంట్ గాఆదిరాల సుధాకర్,గుమ్మడి సాయి కిరణ్ రెడ్డి,జనరల్ సెక్రటరీగాయండి.సోహైల్ బేగ్,కుక్క మహేష్,సోషల్ మీడియా ప్రెసిడెంట్ గాబైకం లోకేష్ యాదవ్, మాన్యగూడ గ్రామ యూత్ ప్రెసిడెంట్ గా వరికుప్పల శివకుమార్,వైస్ ప్రెసిడెంట్ గాఎగిరిశెట్టి గణేష్,వరికుప్పల శివకృష్ణ,జనరల్ సెక్రటరిగా వలిగే చింటూ,భానువత్ ప్రేమ్ కుమార్,సోషల్ మీడియా ప్రెసిడెంట్ గా వరికుప్పల శ్రీనివాస్ ఎన్నుకోబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం మాజీ వైస్ ఎంపిపి గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి,కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ యండి.అఫ్జల్ బేగ్,ఏఎంసి డైరెక్టర్ అంకగల పుష్ప దర్శన్, సింగిల్ విండో డైరెక్టర్ సాద పాండురంగారెడ్డి,ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ ఎన్.నాగరాజు,గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి. బాబు,ఏ.శంకర్,యండి.అజారుద్దీన్,ఎన్. శ్రీరాములు,శివాని రాజు,యండి.అమ్రోజ్,ఏ పాండు,బి.శంకర్,ఏ.మహేందర్,ఏ.శ్రీను,కుక్క ప్రకాష్,సాటు జంగిలి,కుక్క రాజు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సుడిగాలి పర్యటన

• 11 కోట్లతో తలపెట్టిన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్, జూన్ 17(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ మేరకు 11 కోట్ల అంచనా వ్యయంతో తలపెట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శ్రీకారం చుట్టారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం మండల సాధారణ నిధుల నుండి 11.04 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు అంతర్గత డ్రైనేజీ నిర్మాణం కోసం ఈ నిధులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సాతంరాయి నుండి మొదలైన ఎమ్మెల్యే పర్యటన.... కొత్వాల్ గూడ గ్రామం వరకు కొనసాగింది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి 17వ వార్డు లో తలపెట్టిన సీసీ రోడ్ల నిర్మాణం పనులకు ప్రకాష్ గౌడ్ భూమి పూజ చేశారు.17వ వార్డు పరిధిలోని సిద్ధాంతి రైల్వే గేట్ వద్ద (స్మశాన వాటికకు వెళ్లడానికి) 35 లక్షల అంచనా వ్యయంతో తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులకు ఆయన భూమి పూజ చేశారు. అదేవిధంగా సిద్ధాంతి, కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో తలపెట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సైతం ప్రకాష్ గౌడ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో తలపెట్టిన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు,శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, సిద్ధాంతి స 17వ వార్డు మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సంజయ్ యాదవ్, వై కుమార్, పోతుగంటి సునీత దయానంద్, మహమ్మద్ జహంగీర్ ఖాన్, ఉప్పునుంతల అజయ్, కే.ఎం. లలిత కృష్ణ యాదవ్, చెన్నం అశోక్,బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్, పెదిరిపాటి రాణి యాదయ్య, పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్, కొండ ప్రవీణ్ గౌడ్, కొనమొల్ల భారతమ్మ నరసింహ,మునగాల అమృత సుధాకర్ రెడ్డి,పగడాల శ్రీనివాస్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జీవై సంతోష ప్రభాకర్, చేవెళ్ల కవితా ప్రసాద్, శంషాబాద్ సహకార బ్యాంకు చైర్మన్ ముద్దం మల్లారెడ్డి,పార్టీ సీనియర్ నేతలు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్,జీ.ఎస్. నంద రాజ్ గౌడ్, బొబ్బిలి శేఖర్ ముదిరాజ్,చాకలి పెంటయ్య అలియాస్ రాజ్ కుమార్, కొనమొల్ల శ్రీనివాస్,బొబ్బిలి ఉమా మహేశ్వర్ ముదిరాజ్,డి.సుధాకర్ గౌడ్, చంద్రమోహన్ గౌడ్, ఆవుల శ్రవణ్, ఈదులకంటి నరసింహ గౌడ్,జెల్లపల్లి శ్రీనివాస్, శంషాబాద్రజక సంఘం అధ్యక్షుడు చాకలి అశోక్, రజక సంఘం నాయకులు చాకలి రమేష్, చాకలి శ్రీనివాస్, చాకలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదవాలి....కష్టపడి ఎదగాలి

• బడిబాటలో విద్యార్థులకు కొడిగంటి చంద్రారెడ్డి, చెన్నం అశోక్ దిశా నిర్దేశం

• గొల్లపల్లిలో బడిబాటను ప్రారంభించిన నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, చెన్నం అశోక్

• విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ







రాజేంద్రనగర్, జూన్ 17(నగరనిజం ప్రతినిధి):సర్కారు బడిలో చదివే విద్యార్థులు ఇష్టంతో చదువుతూ కష్ట పడి పైకి ఎదగాలని కాంగ్రెస్ సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి, గొల్లపల్లి మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తల్లిదండ్రులు కష్టపడి చదివించడంతో తాము సర్కారు బడిలో ఓనమాలు దిద్ది జీవితంలో రాణించినట్లు వారు గుర్తు చేశారు. మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద కాంగ్రెస్ సీనియర్ నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు విద్యార్థులకు నోటు బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన కొడిగంటి చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్.... విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తమను చదివించడానికి తల్లిదండ్రులు ఎంతగానో శ్రమించారని, వారి కృషి ఫలితంగా గొల్లపల్లి సర్కారు బడిలో ఓనమాలు దిద్దిన తాము ఈరోజు జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ పైకి వచ్చినట్లు వివరించారు. గొల్లపల్లిలో ప్రాథమిక పాఠశాల దశ ముగిశాక గొల్లపల్లి నుండి శంషాబాద్ వరకు నడుచుకుంటూ వెళ్లి ఉన్నత పాఠశాలలో చదువులు కొనసాగించినట్లు గత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. చదువులను కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని అప్పుడే జీవితంలో పైకి వస్తారని కొడిగంటి చంద్రారెడ్డి, చెన్నం అశోక్ అభిప్రాయపడ్డారు. గొల్లపల్లి సర్కారు బడిలో చదువుతున్న విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లుగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో పిల్లలను చదివిస్తారని, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు చదువుల్లో రాణించాలని చంద్రారెడ్డి, చెన్నం అశోక్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మరోవైపు గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని కొడిగంటి చంద్రారెడ్డి, చెన్నం అశోక్ భరోసా ఇచ్చారు. మరోవైపు గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందజేసిన నాయకుల పేర్లను డిస్ప్లేలో ప్రదర్శించబోతున్నట్లు స్కూల్ హెడ్మాస్టర్ ప్రకటించారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం దాతలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కొండ గణేష్ గౌడ్ (న్యాయవాది), చెన్నం సతీష్, కొడిగంటి ప్రశాంత్ రెడ్డి, శేఖర్, నరేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, చాకలి యాదయ్య, వెంకటేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి,రవీందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ మార్కెట్‌లలో తనిఖీలు నిర్వహించిన నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్

• పలు యాజమాన్యాలకు నోటిసులు



రాజేంద్రనగర్,జూన్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో నేడు సన్ సిటీ, బండ్లగూడ, అత్తాపూర్ తదితర ప్రాంతాల్లోని సూపర్ మార్కెట్స్ లలో కన్స్యూమర్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చంద్ర శేకర్ గౌడ్ తన సిబ్బంది తో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కొన్ని వస్తువుల్లో నాణ్యత లేదని, రమ్మీకార్ట్స్ కొన్ని వస్తువులను అధికరేట్లను వికరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. దీని తో సూపర్ మార్కెట్స్ యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్టు చంద్ర శేకర్గౌడ్ తెలిపారు. ప్రజలు వస్తువుల కొనుగోలు చేసే సందర్భంలో వాటి తయారీ తేదీ దాని విలువ వాడుకొనే చివరి డేట్ లను కూడా చూసుకొని కొనాలని ఆయన సూచించారు. త్వరలో రాష్ట్రంలో వినియోగదారుల వస్తువులు, వాటి కొనుగోలు, నాణ్యత మొదలగు వాటి పై వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వ హించ బోతున్నట్లు చంద్ర శేకర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఇన్చార్జ్ భుపేష్ సాగర్, వైస్ చర్మెన్ పలారం నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కిట్ డెవలప్మెంట్ ద్వారా నిరుపేదలు, అట్టడుగు వర్గాలు ఆర్ధికంగా ఎదగాలి

• కేంద్ర మంత్రి చౌదరి జయంత్ సింగ్ ను కలిసిన కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్



హైదరాబాద్ జూన్ 17 (నగరనిజం న్యూస్ ) స్కిట్ డెవలప్మెంట్ ద్వారా నిరుపేదలు, అట్టడుగు వర్గాలు ఆర్థికంగా ఎదగాలని కేంద్ర మంత్రివర్యులు చౌదరి జయంత్ సింగ్ అన్నారు. మంత్రి హైదరాబాద్ వచ్చిన సందర్భంగా రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ సంఘ సభ్యులతో కలిసి మంత్రిని కలిసారు. ఈసందర్భంగా గత ఐదు సంవత్సరాల నుండి ఆరోగ్యకరమైన నవ సమాజం నిర్మించాలని రైతు సంక్షేమ సేవా సంఘం అహర్నిశలు రైతుల సంక్షేమం గురించి పని చేస్తున్న సంఘాన్ని మంత్రి చౌదరి జయంత్ సింగ్ దృష్టికి వెళ్లారు. దీనితి సంఘ సభ్యులకు ఆహ్వానించి సంఘ ముఖ్య ఉద్దేశం తెలుసుకొని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ సంఘ సభ్యులతో కలిసి మాజీ భారత ప్రధాని గౌరవ చౌదరి చరణ్ సింగ్ జ్ఞాపకార్థం ఒక జ్ఞాపక మంత్రికి బహుకరించారు అనంతరం కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ మాట్లాడుతూ రైతు బాగుంటే దేశం బాగుంటది ప్రజలు బాగుంటరు ఆహారంతోనే ఆరోగ్య పూర్వికులు పండించిన పంటలు పండిస్తూ ప్రకృతిని ప్రజలను కాపాడాలని మన తెలుగు రెండు రాష్ట్రాలలో సంఘం బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తుందని తెలిపారు ఈ సంఘానికి కేంద్ర మంత్రివర్యులు నా సంపూర్ణ సహకారము ఉంటాదని హామీ ఇచ్చారు. తన చేతుల ఉన్న స్కిట్ డెవలప్మెంట్ ద్వారా నిరుపేదలకు దళితులకు అట్టడుగు వర్గాలకు ఆర్థికంగా ఎదగనికి నా వంతు సహకారం ఉంటదని కేంద్ర మంత్రివర్యులు చౌదరి జయంత్ సింగ్ హామీ ఇచ్చారు మంత్రి కలవడం మన సంక్షేమ సంఘం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతాదని సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ వి అశోక్ గౌడ్ గొర్ల శ్రీనివాస్ యాదవ్ వి విశ్వనాథ్ ఎం ఆగమయ్య ముదిరాజ్ ఆర్ బలరాం యాదవ్ బి శ్రీనివాస్ గౌడ్ హరికృష్ణ ఆంజనేయులు హుస్సేన్ బంగారు యాదవ్ శ్రీనివాస్ టి రమేష్ నేత యాదగిరి గౌడ్ మధు యాదవ్ అభిరామ్ తదితరులు పాల్గొన్నా

# దేశ రాజధాని ఢిల్లీలో కుంభవృష్టి..

• రోడ్లపై భారీగా వరదనీరు.. లోతట్టు ప్రాంతాలు జలమయం



న్యూ ఢిల్లీ జూన్ 17 (నగరనిజం న్యూస్ )దేశ రాజధాని ఢిల్లీ లో కుంభవృష్టి కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం పడటంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై భారీగా వరదనీరు నిలువడంతో చెరువులను తలపిస్తున్నాయి. దాంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిపాల్‌పూర్ ఏరియాలోని ఓ కూడలిలో వరదనీరు నిలువడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.మహదేవ్ రోడ్, వీడీ మార్గ్, నోయిడా సెక్టార్ 11 తదితర ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం కుంభవృష్టి పడింది. మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టాయి. సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆ వెంటనే భారీగా వర్షం మొదలైంది. మహిపాల్‌పూర్ ఏరియాలో రోడ్లపై వరదనీరు నిలువడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

# యదాద్రి భువనగిరి జిల్లాకు రూ.8,47,00,000 కేంద్ర నిధులు మంజూరు

• భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్




హైదరాబాద్ జూన్ 17 (నగరనిజం న్యూస్ )కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ యొక్క నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు విడుదల చేయడం జరిగిందని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. ఇందులో ప్రధానంగా%-% మహాత్మ గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ స్కీమ్ కింద, 2025 - 26సంవత్సరానికి మొత్తం 8,47,00,000 నిధులను , 63 నిర్మాణ పనులకు విడుదల చేయడం జరిగింది, అందులో ముఖ్యంగా 10 గ్రామ పంచాయతీ బిల్డింగులకు గాను, కేంద్రం ప్రభుత్వం, అక్షరాలు:- 2,00,00,000 రూపాయలు విడుదల చేయడం జరిగింది. “ఆలేరు నియోజకవర్గానికి 6 నూతన గ్రామ పంచాయతీలు.”ఆలేరు మండలం “కందిగడ్డ తండా, నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కొరకు 20లక్షలు.బొమ్మలరామారం మండలం“ఖాజీపేట్ గ్రామ, నూతన పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కొరకు 20లక్షలు. గుండాల మండలం మసన్ పల్లీ గ్రామ, నూతన పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కొరకు 20లక్షలురాజాపేట మండలం కుర్రారం, గ్రామ నూతన పంచాయతీ బిల్డింగ్ కొరకు 20లక్షలు. తుర్కపల్లి మండలంగుజ్జవానికుంట తండా, గ్రామ నూతన పంచాయతీ బిల్డింగ్ కొరకు 20లక్షలు.యాదగిరిగుట్ట మండలం రాళ్లజనగామా గ్రామ నూతన పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కొరకు 20లక్షలు.మునుగోడు నియోజకవర్గంబిచౌటుప్పల్ మండలం పెద్దకొండూర్ గ్రామం నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కొరకు 20లక్షలునారాయణ్ పూర్ మండలం డాకూ తండా నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కొరకు 20లక్షలు బిబినకిరేకల్ తుంగతుర్తిబి రామన్నపేట మండలంఈస్కిల్ల గ్రామం నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కొరకు 20లక్షలు అడ్డగూడూరు మండలంలో నూతన పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కొరకు 20లక్షలు. కేంద్ర ప్రభుత్వం ద్వారా 26నూతన అంగన్వాడి భవనాలను నిర్మించడం కొరకు రూ.3,12,00,000 విడుదల చేయడం జరిగింది.ఆలేరు నియోజకవర్గం తూర్పుగూడెం గ్రామం అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు.పటేల్ గూడెం గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు.ఆత్మకూరు మండలంరాయిపల్లి గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు.ఉప్పలపహాడ్ గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు. బొమ్మల్ రామారం మండలంబొమ్మల్ రామారం గ్రామం రెండు నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 24 లక్షలు.. గుండాల మండలం నూనె గూడెం గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు.. అనంతారం గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలుమోటకొండురు మండలం అమ్మనబోలు గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు.. సకంపల్లి మాటూర్ గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు.. రాజాపేట మండలంమల్లగూడెం గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు. చల్లూరు గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు..తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు.. ధర్మారం గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు.. యాదగిరి గుట్ట సదువెల్లి గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు..చిన్నకందుకూర్ గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు.. మునుగోడు నియోజకర్గంచౌటుప్పల్ మండలం మల్కాపూర్ గ్రామం నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షలు..జై కేసారం గ్రామం, నూతన అంగన్వాడి బిల్డింగ్ కొరకు 12 లక్షలు.నారాయణపూర్ మండలం రెండు నూతన అంగన్వాడి బిల్డింగులకు గాను 24 లక్షలు.. బినకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండలంఎన్నారం సిరిపురం గ్రామాలకు 24 లక్షలు.. ,తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు అజింపేట 12లక్షలు గోవిందాపూర్ 12లక్షలుమోత్కూరు దత్తప్పగూడెం పాలడుగు 24లక్షలు,ఎఎ 27 స్కూల్స్ లో ప్రహరీ గోడ నిర్మాణానికి కాంపౌండ్ వాల్స్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 3,35,00,000 విడుదల చేసింది,ఎఎమొత్తం 63 పనులకు గాను 8,4700,000 లక్షలు విడుదల చేయడం జరిగింది.. బీజేపీ పార్టీ తరుపున ప్రత్యేకంగా నా తరుపున కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని మోదీకి బూర నర్సయ్య గౌడ్ యాదాద్రి భువనగిరి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల పిల్లల చదువుకు 50% రాయితీ కల్పించాలి.

• ఎర్ర యాకన్న.





కూకట్పల్లి, జూన్ 17:(నగర నిజం ప్రతినిధి) :మేడ్చల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ పిల్లలకు చదువులో 50% రాయితీ కల్పించాలని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. మంగళవారం రోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని విద్య శాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర యాకన్న మాట్లాడుతూ, జిల్లాలో పనిచేసే జర్నలిస్టులందరికి ఎలాంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని, కావున జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో చదువు కొరకు 50% రాయితీ కల్పించాలని ఆమెను కోరారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీలు నాగుల అంజిబాబు, సుజాత, సభ్యులు శైలజ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట మెయిన్ రోడ్డు కు ఇరువైపుల ఉన్న ఇళ్లను తక్షణమే నిర్మించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ




ఖమ్మం: జూన్ 17, ( నగర నిజం బ్యూరో ):అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వరావుపేట మెయిన్ రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారాలు చేసుకుంటూ షెడ్లు ఏర్పాటు చేసుకొని గత 30 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న మమ్ములను నిర్ధాక్షణంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా జెసిబి ల సహాయముతో మా నివాసాలను పడగొట్టారని మమ్ములను అక్రమంగా రోడ్డును పడవేశారని దళిత రత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ గారిని మాకు న్యాయం చేయాలంటూ సిరు వ్యాపారాలు కోరినందున ఈరోజు అశ్వరావుపేట కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ గారు వచ్చి చిరు వ్యాపారు లను పరామర్శించి స్థానిక అధికారులతో మాట్లాడి, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రోడ్డు పక్కన స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలను అక్రమంగా వీరిని వీదిన పడేయడం అన్యాయమని వీరికి న్యాయం జరిగే వరకూ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా తరపున పోరాటం చేస్తామని వీరికి మళ్ళీ రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకునే విధంగా మీరు షాపులు వీరికి కట్టించి ప్రభుత్వం ఇవ్వాలని లేని పక్షంలో ఈ యొక్క సమస్యను మేము తీవ్రతం చేస్తామని విలేకరులు సమావేశంలో డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ తెలిపినారు.ఈ కార్యక్రమంలో పడిశాల వెంకన్న దేవిడ్ రాజ్ కుక్ ముడి సంపత్ దేవరకొండ కిరణ్ ఇనగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం నగరంలో ట్రాఫిక్ సమస్యలు పట్ల ఆటో డ్రైవరు జాగ్రత్త వహించాలి

- పర్మినెంట్ ఆటో అడ్డాలు ఏర్పాటు చేయాలి



ఖమ్మం: జూన్ 17, ( నగర నిజం బ్యూరో ):ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకులు పేర బోయిన మోహన్ రావు అధ్యక్షతన ఆటో యూనియన్ జిల్లా జేఏసీ సమావేశం జరిగింది . ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఖమ్మం నగరంలో ట్రాఫిక్ సమస్యల గురించి నిన్న ట్రాఫిక్ ఏసిపి సిఐ ఎస్ఐ లతో ఆటో యూనియన్ నాయకులు మరియు ఆటో డ్రైవర్ల తో సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశంలో అధికారులు కొన్ని ప్రాంతాల్లో కొన్ని ఆటోలు మాత్రమే పెట్టాలని సూచించడం జరిగింది . అలాగే ఆటో కాగితాలు ఉండాలని ట్రాఫిక్ ను అక్కడ ఉన్న ఆటో అడ్డా డ్రైవర్లే చూడాలని అన్నారు . ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ మరికొన్ని చోట్ల ఆటో స్టాండ్లు ఇవ్వాలని అలాగే పర్మినెంట్ ఆటో అడ్డాలు ఏర్పాటు చేయాలని ఆటో కాయితాలకు కొద్ది రోజులు సమయం ఇవ్వాలని ఆటో యూనియన్ చేసి ఎస్ హెచ్ ఓ కి తెలియజేయాలని నిర్ణయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జేఏసీ నాయకులు ఐ ఎన్ టి యు సి నాయకులు నరాల నరేష్ , పాల్వంచ కృష్ణ సీఐటీయూ నాయకులు జిల్లా ఉపేందర్ ధరావత్ రాందాస్ బి.ఆర్.టి.యు నాయకులు షేక్ సత్తార్మియా ఏఐటీయూసీ నాయకులు రావుల శ్రీను టి యు సి ఐ నాయకులు శ్రీను లక్ష్మీనారాయణ టి ఎన్ టి యు సి నాయకులు రవీందర్ మరి కొంతమంది నాయకులు పాల్గొన్నారు .

# భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి "డిప్యూటీ తహశీల్దార్ వినోద్ కుమార్ గౌడ్"



మొయినాబాద్, జూన్ 17 ( నగర నిజం ): భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మొయినాబాద్ డిప్యూటీ తహశీల్దార్ వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం మొయినాబాద్ మండల పరిధిలోని అండాపురం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో భూభారతి చట్టం ద్వారా విచారణ జరిపి భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అధికారులు గ్రామాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించారు దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ మరియు రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత రెడ్డి,గ్రామంలోని మాజీ సర్పంచ్ లు నరసింహ రెడ్డి, రవళి గోపి కృష్ణ రెడ్డి,కొల్ల సిద్దయ్య, మాజీ ఏం పి టీ సి లు సామ రామ్ రెడ్డి, సామ రవీందర్ రెడ్డి,బాత్కు అంతయ్య మరియు నాయకులు సామ జగన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు సురేష్ గౌడ్,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సైపాల్ రెడ్డి , రేషన్ షాపు డీలర్ బుపల్ రెడ్డి, కారోబర్ ఆర్ గోపాల్ చారి కట్కూరి శేఖర్ గౌడ్ గ్రామ కిసాన్ సంగ్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ రజక సంఘం అధ్యక్షుడు శ్రీశైలం, గనుగు ప్రభాకర్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# చేగూర్ పంచాయతీ భవనానికి భారీ నిధులు మంజూరు.

## హర్షం వ్యక్తం చేసిన, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు.

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అన్నకు రుణపడి ఉంటాం చేగురు గ్రామ ప్రజలు




షాద్నగర్ ప్రతినిధి జూన్ 17 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ మరియు గ్రామ ప్రజలతో కలిసి పాత భవనాన్ని పరిశీలించారు ...గ్రామ ప్రజల మేరకు వెంటనే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శంకర్ NRGS నిధులనుంచి 20 లక్షల రూపాయలను మంజూరు చేశారు... చేగూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేగుర్ రేషన్ డీలర్ ఎం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు ఏం యాదగిరి గౌడ్, ఎం భాస్కర్ గౌడ్, ఆవుల శివశంకర్ , మల్లపురం యాదయ్య, పబ్బే శ్రీశైలం , పబ్బే రవితేజ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యం రాజు గౌడ్ , పబ్బే నరేందర్ , మల్లపురం యాదయ్య , ఎల్లికట్టె కృష్ణయ్య , నర్సింగ్ రావు , మంగలి శ్రీను , గిరి , కొత్తూరు రాజు , దొర కృష్ణ , పబ్బే నరేందర్ , రమేష్ , ఏసుఫ్ , ప్రవీణ్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ చారి , ఉపాధ్యక్షులు మంగలి మహేష్ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారిగా డి.పురుషోత్తం నియామకం

- శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర సింగిల్ విండో చైర్మన్ డోకూర్ నరేందర్ రెడ్డి



జూన్ 17,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా నూతనంగా డి.పురుషోత్తం నియమితులయ్యారు.ఈ సందర్భంగా దేవరకద్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డోకుర్ నరేందర్ రెడ్డి,నూతన ముఖ్య కార్యనిర్వహణ అధికారికి పూల బొకే తో స్వాగతం పలుకుతూ,శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సహకార సంఘాల అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన సింగిల్ విండో చైర్మన్లు,పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ రాజకీయంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బీజేపీ రాష్ట్ర నాయకుడు నాయకుడు విష్ణు వర్ధన్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి జూన్ 17 నగర నిజం రాష్ట్రాన్ని కుదిపేస్తున్న ఫోన్ ట్రైపింగ్ వ్యవహారం షాద్ నగర్ పట్టణం రాజకీయానికి తగిలింది. బీజేపీ నాయకుడు విష్ణు వర్ధన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుండి టికెట్ ఆశించి, టికెట్ రాకపోవడంతో ఫార్వార్డ్ బ్లాక్ నుండి ఎన్నికల బరిలో దిగారు. ఎన్నికల అనంతరం తిరిగి బీజేపీ గూటికి చేరారు. విష్ణువర్ధన్ రెడ్డి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... ఈనెల 14వ తేదీన తనకు జూబ్లీహిల్స్ పోలీసుల నుండి నోటీసు అందిందని, పోలీసు విచారణ జాబితాలో తన ఫోన్ నెంబర్ ఉందని, దీనిపై విచారించాలని పిలుపురాగా ఆ నోటీసు అందుకొని విచారణకు హాజరైనట్లు తెలిపారు. నవంబర్ 15 నుండి 30వ తేదీ వరకు సంబంధించిన మీ ఫోన్ డేటా వివరాలు తమ వద్ద ఉన్నాయని, అంతకు ముందు ఉన్న డేటా లేదని పోలీసులు విచారణలో చెప్పినట్లు తెలిపారు. తన నెంబర్ 9618567566 నెంబర్ ట్యాపింగ్ జరిగిందని పోలీసులు ధ్రువకరించినట్లు విష్ణువర్ధన్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఆ మధ్య కాలంలోనే తనపై 8 ఎన్నికల కేసులు ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు కూడా విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశంలో తన ఫోన్ ను చట్ట విరుద్ధంగా ట్యాపింగ్ చేసిన వారు ఎవరైనా సరే, ఎంత పెద్దలైనా సరే, ఏ పార్టీ వారు అయినా సరే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన గోప్యతను భంగపరిచే హక్కు ఎవరికీ లేదన్నారు. ముఖ్యంగా తన ఫోన్ ట్యాపింగ్ జరిగాక తాను ఎవరెవరితో ఏం మాట్లాడానో, ఎన్నికల్లో జర్నలిస్టులు, ముఖ్య నేతలు, అధికారులు, తన బంధువులు, పార్టీ కార్యకర్తలు, తన భార్యాపిల్లలు ఎవరెవరితో సంభాషించానో వీటన్నింటినీ దొంగచాటుగా విని తన ప్రాథమిక హక్కును హరించారని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను ఇంకా దీనికి సంబంధించిన నాయకులు ఎవరైనా సరే చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ తాలూకా బిజెపి నాయకులు యువకులు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు, బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# హాజీపూర్‌లో..టీబీ ముక్తా భారత్ అభియాన్‌లో భాగంగా వైద్య శిబిరం




నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 17:వికారాబాద్ జిల్లాయాలాల్ మండలం హాజీపూర్ ఆరోగ్య ఉపకేంద్రంలో టీబీ ముక్తా భారత్ అభియాన్ లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రుబియా నాజ్, సిహెచ్ఓ చంద్ర ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా టీబీ నియంత్రణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీబీ లక్షణాలతో బాధపడుతున్న వారికి అనగా రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, సాయంత్రం పూట జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి కాకపోవడం, ఛాతిలోనొప్పి చమటలు పట్టడం బీపీ, షుగర్, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారికి డయాలసిస్ చేయించుకున్న వారికి పొగాకు తాగుతున్న వారికి 60 సంవత్సరములు పైబడిన వారికి , టీబీ లక్షణాలు ఉన్న 80 మందికి స్క్రీనింగ్ చేసి, ఎక్స్ రే ద్వారా పది హేను మందికి టీబీ వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరిగింది. పరీక్షించిన అనంతరం టీబీ రోగం పాజిటివ్ వచ్చిన వారికి ఆరు నెలల పాటు ఉచితంగా మందులు ఇవ్వడమే కాకుండా నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఆరు నెలల పాటు పౌష్టిక ఆహారం కోసం పేషంట్స్ అకౌంట్ లో అమౌంట్ జమజేయడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ విజయ, సుశీల, సూపర్వైజర్ శోభారాణి, పల్లె దవాఖాన డాక్టర్‌జిభువనేశ్వరి, డాక్టర్. స్రవంతి ఎంయెల్ హెచ్ పి వైష్ణవి, టీబీ సూపర్వైజర్ రహత్ అలీ, ల్యాబ్ టెక్నీషియన్ భారతి, హెల్త్ అసిస్టెంట్స్ వరకుమార్, సిద్దయ్యఏఎన్ఎం లు కవిత, సుజాత,లక్ష్మి ,శ్రీదేవి ,ఆశ కార్యకర్తలు లలిత, అలివేలు, సరిత, సులోచన, కవిత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పై బెంగ వద్దు - గొల్లపల్లి గ్రామస్తులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భరోసా

- గొల్లపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- రోడ్డు విస్తరణ పరిధి తగ్గించాలని మరోసారి ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసిన గ్రామస్తులు



రాజేంద్రనగర్, జూన్ 17(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లిలో తలపెట్టిన రోడ్డు విస్తరణ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భరోసా ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు విస్తరణ చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. శంషాబాద్ పరిధిలోని హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుండి గొల్లపల్లి గ్రామం మీదుగా ప్రస్తుతం ఉన్న రోడ్డును 100 ఫీట్ల వెడల్పుతో విస్తరించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ విషయంపై ఇప్పటికే స్థానిక పార్టీ సీనియర్ నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, జిట్టే సిద్దులు, మంచాల గణేష్, న్యాయవాది కొండా గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో బాధిత ప్రజలు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు తోపాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి మొరపెట్టుకున్న విషయం తెలిసిందే. తాజాగా మంగళవారం నాడు వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం నిమిత్తం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గొల్లపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా బాధితులు మరోసారి ఎమ్మెల్యేతో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. 100 ఫీట్ల వెడల్పుతో రోడ్డును విస్తరిస్తే తమ ఇండ్లు పూర్తిగా నేలమట్టమవుతాయని, ఇదే జరిగితే నిలువ నీడ లేకుండా తమ కుటుంబాలు రోడ్డున పడతాయని బాధితులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మొరపెట్టుకున్నారు. అదేవిధంగా రోడ్డు విస్తరణతో ఇండ్లు కోల్పోయిన వారికి తగిన రీతిలో ఇళ్ల స్థలాలను కేటాయించాలని బాధితులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... రోడ్డు విస్తరణ విషయంలో గొల్లపల్లి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఒకేసారి100 ఫీట్ల వెడల్పుతో కాకుండా మొదట 45, 50 ఫీట్ల వెడల్పుతో రోడ్డును విస్తరించేలా అధికారులతో చర్చిస్తానని బాధిత ప్రజలకు భరోసా ఇచ్చారు.

- గొల్లపల్లి పాత రోడ్డును నిర్మించండి

మరోవైపు గతంలో శంషాబాద్ నుండి గొల్లపల్లి గ్రామానికి ఉన్న ఉన్న రోడ్డు పునర్నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం గొల్లపల్లి చౌరస్తాలోని చింతచెట్టు వరకు మాత్రమే రోడ్డును నిర్మించాలని, అయితే పాత రోడ్డు లోని వీధి చివరి వరకు రోడ్డును నిర్మించాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కుడారం గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాసరెడ్డి





కుకునూరు పల్లి మండలం, జూన్ ,17,(నగరనిజం): లకుడారం గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రెవెన్యూ సదస్సు ద్వారా ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. అనంతరం లకుడారం గ్రామ ప్రజల కోరిక మేరకు శ్రీ పోచమ్మ తల్లి దేవాలయానికి గ్రానైట్ ను విరాళంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుజాత , ఆర్ఐ సత్యనారాయణ , తాజా మాజీ సర్పంచ్ కందూరు ఐలయ్య, అండాలమ్మ, శివ ,మల్లేశం, ఏం సి డైరెక్టర్ నాగపురి సుజాత, పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తూరు గ్రామాన్ని సందర్శించిన గజ్వేల్ ఏసిపి నరసింహులు

- రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్ కుమార్





ములుగు మండలం, జూన్,17,(నగర నిజం): కొత్తూరు గ్రామాన్ని ములుగు ఎస్సై విజయ్ కుమార్, రూరల్ సిఐ మహేందర్ రెడ్డి తో కలిసి సందర్శించిన గజ్వేల్ ఏసిపి నర్సింహులు. ప్రజలతో యువకులతో గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలిప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యంసీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు.ఈ సందర్భంగా ఏసీపీ నరసింహులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్‌లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## జి.డి.ఆర్ హైస్కూల్లో ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించిన ట్రాఫిక్ సిఐ.మురళి

- విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమ నిబంధనలు నేర్చుకోవడం చాలా ముఖ్యం
- పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ విధులు నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరిగింది





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్, 17,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని జిడిఆర్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించిన ట్రాఫిక్ సిఐ మురళి. అనంతరం పరిసర ప్రాంతాలను చూపించడం జరిగింది.ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించే విధులు, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాల గురించి, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల గురించి క్లుప్తంగా అవగాహన కల్పించడం జరిగింది. ట్రాఫిక్ రెగ్యులేషన్ ఎన్ఫోర్స్మెంట్ వర్క్ తదితర అంశాల గురించి వివరించడం జరిగింది. ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ గురించి ఉపయోగించే నూతన ఎక్విప్మెంట్ కెమెరాలు, బ్రీత్ ఎనలైజర్, స్పీడ్ లేజర్ గన్, బాటమ్ స్టిక్, రిఫ్లెక్టివ్ జాకెట్, కోన్స్, స్టెడ్ లైట్స్ ట్రాఫిక్ సిగ్నల్స్, తదితర అంశాల గురించి వివరించి అవి ఎలా పని చేస్తాయో ప్రాక్టికల్ గా విద్యార్థిని విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ రికార్డ్స్ జీడి, తదిత రికార్డ్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇందిరా గాంధీ స్టేడియంలో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- యోగ డే పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్



మెదక్ బ్యూరో/నగర నిజం జూన్ 17, 2025జిల్లాలో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆయుష్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ సంయుక్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం కలెక్టర్ చాంబర్లో ఇంటర్నేషనల్ యోగ డే పోస్టర్ను కలెక్టర్ సంబంధిత ఆయుష్ డాక్టర్లు, డిఎంహెచ్వో శ్రీరాం తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21 తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ యోగా సాధన సమితి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జూన్ 21 శనివారం ఉదయం 6.30 గంటలకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.. అదే రోజు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో యోగ డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సవరమ్మ దేవాలయ వార్షికోత్సవ జాతర ఉత్సవాలు..





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 17:ంంవికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని శివాజీ చౌక్ లో గల సవరమ్మ దేవాలయ వార్షికోత్సవ జాతర సందర్భంగా అమ్మవారినిబీజేపీ నాయకులు, భక్తులు దర్శించుకుని పూజలు జరిపారు. రైతులకు పంటలు బాగా పండి లాభాలు చేకూరాలని ఆకాంక్షించారు. మరో వైపు.. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రజలందరికీ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నారు. అంతకుముందు మహిళలు బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో బీజేపీ నాయకులు రమేష్ కుమార్, మాజీ కౌన్సిలర్లు సాహు శ్రీలత, లలిత, బాల్ రాజ్, నర్సిములు, భక్తులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్గా పని చేసిన కాలం తన సర్వీసులో ఎంతో కీలకం: క్రాంతి వల్లూరు, ఎండి,తెలంగాణ రాష్ట్ర టూరిజం.





మెదక్ బ్యూరో/నగర నిజం:మంగళవారం, సంగారెడ్డి జిల్లా.17 నెలలు కలెక్టర్ గా సంగారెడ్డి జిల్లాలో ఎంతో నేర్చుకున్నాను. సంగారెడ్డి జిల్లా ప్రజలు అధికారులు ఉద్యోగుల సహకారం మరువలేనిది. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జిల్లాలో సమర్థవంతంగా అమలు చేశాం. సంగారెడ్డి జిల్లాతో ఏర్పడిన అనుబంధం మరువలేనిది. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా తను పనిచేసిన 17 నెల కాలం లో జిల్లా ప్రజలు అధికారులు ఉద్యోగుల సహకారం మరువలేనిదని తెలంగాణ రాష్ట్ర టూరిజం ఎండి క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా కలెక్టర్గా 17 నెలపాటు పనిచేసే ఇటీవల పదోన్నతి పై వెళ్లిన క్రాంతి వల్లూరుకు ఉద్యోగుల సంఘాల నాయకులు కలెక్టరేట్ సిబ్బంది ఆత్మీయ సన్మాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, గెజిటెడ్ అధికారుల సంఘం, రెవెన్యూ ఉద్యోగుల సంఘం, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం హాజరయ్యారు. ఈ సందర్భంగా టూరిజం ఎండి క్రాంతి వల్లూరు మాట్లాడారు. తన సర్వీసులో సంగారెడ్డి జిల్లాలో పనిచేసిన 17 నెలల కాలం మరువలేనిది అన్నారు ఎన్నో సంతోషకరమైన అనుభవాలతో జిల్లా నుండి వెళ్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు ఉద్యోగుల సహకారంతో ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసినట్లు తెలిపారు. జిల్లా అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారుల సహకారంతో జహీరాబాద్ పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సోషల్ ఎకనామిక్ సర్వే, ప్రజా పాలన కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లాంటి పథకాలను సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు ఇందుకు సహకరించిన ఉద్యోగులకు, జిల్లా అధికారులకు ఈ సందర్భంగా క్రాంతి వల్లూరు కృతజ్ఞతలు తెలిపారు. తన సర్వీసులో సంగారెడ్డి జిల్లాను జిల్లా ప్రజలను మరువలేను అన్నారు. పెద్ద జిల్లా అయినప్పటికీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం పథకాల అమలులో రాష్ట్రస్థాయిలో జిల్లాను అగ్రస్థానంలో నిలపడానికి తనకు సహకరించిన ఉద్యోగులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వరి ధాన్యం సేకరణలో, భూముల సర్వే లో తలెత్తిన సమస్యలను జిల్లా అధికారుల సహకారంతో సమర్థవంతంగా పరిష్కరించినట్లు క్రాంతి వల్లూరు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, సిబ్బంది,పాత్రికేయ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి

- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ ,17,(నగర నిజం): వికసిత భారతదేశపు అమృతకాలం, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలైన నేపథ్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డులో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ఉపాధ్యక్షులు మైస విజయ్, 120 బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఏర్రవల్లి రాజు ఆధ్వర్యంలో గౌ శ్రీ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు మొక్కను నాటి 11 సంవత్సరాల బిజెపి సుపరిపాలనను వివరిస్తూ సాహసేపేతమైన నిర్ణయాలను అలాగే పథకాలపై ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గజ్వేల్ మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయించి కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు పర్యటనలకే పరిమితమయ్యారు తప్ప పనుల పరిష్కారానికి దారి చూపడం లేదు గత బిఆర్ఎస్ నాయకుల మాదిరిగా పనుల పరిష్కారానికి కృషి చేయడం లేదు మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం సర్వస్వం పోగొట్టుకొని వచ్చిన ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో గతంలో స్వయంగా ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించి ప్రజల సమస్యలు తీరుస్తానన్న హామీని నిలబెట్టుకోవాలి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నాం కానీ శాసన సభ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఈ ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు స్వాతంత్ర్యం అనంతరం మొదటి సారి జనగణనతో పాటు కులగణన చేయాలని చారిత్రాత్మక జనాభాసేకరణ చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 34 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ నియమిత సిబ్బంది తో జరగనున్న ఈ జనాభాసేకరణ వలన దేశంలోని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో తీసుకోవాల్సిన ప్రాధాన్యతలకు నూతన ఒరవడి ఏర్పడుతుంది.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ఉపాధ్యక్షురాలు చేన్నోజి నీరజ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి కోశాధికారి లింగంపల్లి హరి, బిజెపి నాయకులు చీల్వేరి కుంకుమ రాణి, దుబ్బకంట భక్త మాల, గడియారం రాజేశ్వర్ చారి, స్వారాజ్యలక్ష్మి, మైస స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జి .డి.ఆర్ హైస్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించిన ట్రాఫిక్ సిఐ మురళి

- విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమ నిబంధనలు నేర్చుకోవడం చాలా ముఖ్యం
- పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ విధులు నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరిగింది



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్, 17,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని జిడిఆర్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించిన ట్రాఫిక్ సిఐ మురళి. అనంతరం పరిసర ప్రాంతాలను చూపించడం జరిగింది.మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించే విధులు, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాల గురించి, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల గురించి క్లుప్తంగా అవగాహన కల్పించడం జరిగింది. ట్రాఫిక్ రెగ్యులేషన్ ఎన్ఫోర్స్మెంట్ వర్క్ తదితర అంశాల గురించి వివరించడం జరిగింది. ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ గురించి ఉపయోగించే నూతన ఎక్విప్మెంట్ కెమెరాలు, బ్రీత్ ఎనలైజర్, స్పీడ్ లేజర్ గన్, బాటమ్ స్టిక్, రిఫ్లెక్టివ్ జాకెట్, కోన్స్, స్టెడ్ లైట్స్ ట్రాఫిక్ సిగ్నల్స్, తదితర అంశాల గురించి వివరించి అవి ఎలా పని చేస్తాయో ప్రాక్టికల్ గా విద్యార్థిని విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ రికార్డ్స్ జీడి, తదిత రికార్డ్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కీలక ప్రకటన చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

- మెదక్ లో తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం
- కీలక ప్రకటన చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- బీసీ రిజర్వేషన్లపై బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి తీవ్ర తరం






మెదక్ బ్యూరో/ నగర నిజం: జూలై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్ రోకో కార్యక్రమానికి పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ కవితబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కొట్యల యదగిరి, రాష్ట్ర కన్వీనర్ తెలంగాణ జాగృతి యువజన విభాగం సంపత్ గౌడ్ ఏర్పటు చేసిన బీసి రౌండ్ టేబుల్ సమావేశంలో అన్ని బీసీ సంఘాల నాయకులను కలుపుకొని రైల్ రోకో చేస్తాం.ఢిల్లీ పాలకులకు తెలంగాణ బీసీల పౌరుషాన్ని చాటుతాం ఢిల్లీ పాలనలకు సెగ తాకేలా రైల్ రోకో ఉంటుంది.42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహించని వ్యబోవం.42 రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తుంది.బీసీ విద్యార్థులు, మహిళలు ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున కలిసిరావాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తోంది.తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఒత్తిడితోనూ అసెంబ్లీలో ప్రభుత్వం మూడు బీసీ బిల్లులు పెట్టింది .వార్డు మెంబర్, సర్పంచ్ లు కాని అనేక కులాలు బీసీల్లో ఉన్నాయి.అసెంబ్లీ గడప తొక్కని అనేక కులాలు ఉన్నాయి.రాజకీయ అవకాశాల్లో బీసీ మహిళల పరిస్థితి మరింత దారుణంగా ఉంది.మహిళా రిజర్వేషన్లలో బీసీలకు ఉప కోటా ఉండాలి.ఇది రాజకీయ వేదిక కాదు... ఇది మానవ హక్కులు, సామాజిక హక్కులు వేదిక సమాజంలో 56 శాతం జనాభాకు సంబంధించి హక్కులు కోరుతుంటే అవి మానవ హక్కులు కావా ?ఇప్పుడు మాట్లాడాల్సిన సందర్భం వచ్చింది... కాబట్టి అందరూ కలిసికట్టుగా హక్కుల కోసం పోరాటం చేయాలి.సరైన సమయంలో జాగృతి మాట్లాడింది కాబట్టి అసెంబ్లీలో మూడు బిల్లులు వచ్చాయి.అదే స్ఫూర్తితో బీసీ బిల్లులను కేంద్రం ఆమోదించేలా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది.ఢిల్లీకి బిల్లు పంపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులుదులుపుకుంది.మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు బీసీ బిల్లు గురించి ఒక్క రోజు కూడా మాట్లాడలేదు రఘునందన్ రావు బీసీల కోసం ఎందుకు మాట్లాడడం లేదు ?కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని ప్రతీ ఒక్కరు రఘునందన్ రావును ప్రశ్నించాలి.కులగణన వివరాలను కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల వారీగా ప్రకటించాలి.రౌండ్ టేబుల్ సమావేశానికి రానివ్వకుండా బీసీ నాయకులను మెదక్ లో కొంత మంది బెదిరించే ప్రయత్నం చేశారు-దీన్న బట్టే వాళ్లు భయపడుతున్నారని అర్థమవుతోంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జాగృతి యువజన విభాగం అధ్యక్షులు ఎదురుగట్ల సంపత్ గౌడ్, కొట్టాల యాదగిరి, రాహుల్ రెడ్డి, జాగృతి మాజీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మహేష్ గౌడ్ , బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివ గౌడ్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇందిరా గాంధీ స్టేడియంలో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- యోగ డే పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్



మెదక్ బ్యూరో : నగర నిజం జూన్ 17, 2025జిల్లాలో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆయుష్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ సంయుక్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం కలెక్టర్ చాంబర్లో ఇంటర్నేషనల్ యోగ డే పోస్టర్ను కలెక్టర్ సంబంధిత ఆయుష్ డాక్టర్లు, డిఎంహెచ్వో శ్రీరాం తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21 తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ యోగా సాధన సమితి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జూన్ 21 శనివారం ఉదయం 6.30 గంటలకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.. అదే రోజు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో యోగ డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## స్కూల్ బస్సులను తనిఖీ నిర్వహించిన అష్టెన్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై




మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్: ఉన్నతాధికారి సూచనల మేరకు మంగళవారం తూప్రాన్ ఎస్ఐ శివానందం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు తో కలిసి తనిఖీ చేశారు, ఒలంపియా స్కూల్, అబ్యాస స్కూల్, ఆదర్శ స్కూల్, చైతన్య స్కూల్ మరియు గీత స్కూల్ మరియు తూప్రాన్ వద్ద ఫిట్నెస్ మరియు చెల్లుబాటు కాని బస్సులను స్వాధీనం చేసుకున్నాను. అని ఒలంపియాడ్ స్కూల్ నుండి 4 బస్సులు,ఆదర్శ స్కూల్ నుండి 1 బస్సు,అక్షర స్కూల్ నుండి 1 బస్సు తనిఖీలు నిర్వహించడం జరిగిందని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, తూప్రాన్ సైతాధితరులు పాల్గొన్నారు

# జన సురక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ

- చైర్మన్ దేవరకద్ర బాలన్న







వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 16 కొత్తకోట మండలంలోని పాలెం గ్రామంలో బీసీ కాలనీ మరియు ఎస్ సి వాడలో ఉన్న ప్రైమరీ స్కూల్ లలో మంగళవారం నాడు విద్యార్థులకు జన సురక్ష ఫౌండేషన్ మెంబర్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జన సురక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీ దేవరకద్ర బాలన్న మాట్లాడుతూ మానవత్వం పరమోధర్మం అన్న ఆదర్శంతో ముందడుగు వేసిన జన సురక్ష ఫౌండేషన్ , సామజిక బాధ్యతను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరికి ఉపయోగ పడే విదంగా నూతన కార్యక్రమాలను రూపొందిస్తూ ముందుకు సాగుతోంది ఈ కార్యక్రమం లో విద్యార్థులు అవసరాలను దృష్టిలో వుంచుకొని ఉచితంగా నాణ్యమైన బ్యాగులను పంపిణి చేయడం ద్వారా వారి విద్యబ్యాసంలో చిన్నపాటి మద్దతు అందించాలనే సంకల్పం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలను దేవరకద్ర నియోజక వర్గం లోని ప్రతి గ్రామంలో నిర్వహించడానికి ఆసక్తి వున్నా యువతీ యువకులు , ఫౌండేషన్ సభ్యులు గా చేరాలనుకున్న వాళ్ళు 83400 65145 నెంబరు ను సంప్రదించాలని దేవరకద్ర బాలన్న తెలియచేసారు ఈ కార్యక్రమం లో.. ఉండే బాలకృష్ణ మాదిగ, జనిగే శ్రీశైలం యాదవ్, పెద్ది సత్యనారాయణ ముదిరాజ్, పెద్ది రవి ముదిరాజ్,సంద శ్రీనివాసులు ముదిరాజ్, సంద రాజు ముదిరాజ్, పెద్ది మన్యంకొండ ముదిరాజ్, చింతకాయల పాపన్న ముదిరాజ్, చింత కాయల బాలయ్య ముదిరాజ్, జెనిగే కురుమూర్తి యాదవ్, దేశి కురుమూర్తి యాదవ్, డి జె మూర్తి, మరియు గ్రామ పెద్దలు, స్కూల్ యాజమాన్యం పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

# శరవేగంగా ' ఫోర్త్ సిటీ ' నిర్మాణం పనులు

- ప్రభుత్వం తీసుకున్న భూములు తిరిగి ఇచ్చే ప్రసక్తే లేదు
- మడిగెల కేటాహింపులో రైతులకే అధిక ప్రాధాన్యత
- మార్కెట్ యార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తాం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- పట్నం మార్కెట్ యార్డులో మడిగెల సముదాయం ప్రారంభం



ఇబ్రహీంపట్నం, జూన్ 17 ( నగరనిజం ) : ప్రభుత్వం నిర్మిస్తున్న ఫోర్త్ సిటీ నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రభుత్వం తీసుకున్న భూములను తిరిగి ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.1.80 కోట్లతో నూతనంగా నిర్మించిన మడిగెల సముదాయాన్ని ఆయన మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మార్కెట్ యార్డులో రైతులకు విశ్రాంతి భవనం, గోదాములు, కార్యాలయ భవనం వంటి వాటితో పాటు రైతులకు ఉపయోగపడే పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతానికి త్వరలో మహర్దశ రానుంధన్నారు. మార్కెట్ యార్డులో రైతులకు ఉపయోగపడే దుకాణాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇబ్రహీంపట్నం సివిల్ ఆస్పత్రికి రూ.40 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను నెలకొల్పేందుకు ఒప్పుకునేది లేదన్నారు. రిజర్వేషన్ ద్వారా ఆయా కేటగిరిల వారికి కేటాహించి ఆన్లైన్ పద్దతినా మడిగెల కేటాయింపు జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతు బాగుండాలనేదే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడీపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం కట్టమీద నుంచి శాస్త్ర గార్డెన్ వరకు రోడ్డు మధ్యలో గ్రిల్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అనంతరం సీసీ రోడ్లను ప్రారంభించి, ప్రజాభవన్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీడీఎం ప్రసాద్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మద్ రియాజ్, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ మహిపాల్, డైరెక్టర్లు కొర్ర పాండు, సాతిరి ఏళ్శేశ్, దొంతరమోని రాజు, శ్రీశైలం, మస్కు నరసింహ, బూడిద రాఘవేందర్ రెడ్డి, మహేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, లింగస్వామి, అక్బర్, మార్కెట్ కార్యదర్శి సంతోష్ కుమార్, రాగిణి, పోచారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆత్మరక్షణకు' కరాటే ' ఎంతో అవసరం

- లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ కాబినెట్ మెంబర్ లయన్ కేవీ రమేష్ రాజు
- ఘనగా నాగంపల్లి పాఠశాలలో బాలిక విద్యా దినోత్సవం
- శిక్షణా పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్ల పంపిణీ



ఇబ్రహీంపట్నం, జూన్ 17 ( నగరనిజం ) : బాలికల ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరమని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ కాబినెట్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు లయన్ కేవీ రమేష్ రాజు అన్నారు. రామోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం నాగంపల్లి ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం కింద బాలిక విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కాబినెట్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు లయన్ కేవీ రమేష్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా, గ్రామంలోని బాలికలకు 50 రోజుల పాటు ఉచిత సమ్మర్ క్యాంపు ద్వారా కరాటే శిక్షణను అందించారు. ఈ శిక్షణను కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్ నిర్వహించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ కాబినెట్ సభ్యులు కేవీ రమేష్ రాజు చేతుల మీదుగా సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా కేవీ రమేష్ రాజు మాట్లాడుతూ... బాలికలకు ఆత్మరక్షణ అవసరాన్ని పురస్కరించుకుని ఇలాంటి శిక్షణల వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. బాలికల రక్షణకు ఉచితంగా 20 నాన్ చాక్స, 10 కర్ర దండలను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం కే.వీ రమేష్ రాజుని, మాస్టర్ మంఖాల అశోక్, తదితరులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ మూడవ విడత రిజిస్ట్రేషన్లు ప్రారంభం



ఇబ్రహీంపట్నం, జూన్ 17 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరుటకు మూడవ విడత దోస్త్ రిజిస్ట్రేషన్లు ఈనెల 19వ తేదీ వరకు ఆన్లైన్లో చేసుకోవచ్చుని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇబ్రహీంపట్నం కళాశాలకు మొదటి ప్రాధాన్యత ( దోస్త్ కోడ్ 12038) ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కళాశాలలో బి.ఎ., బీ.కాం., బీ.ఎస్సీ, ( లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్స్, డైరీ మరియు క్రాప్ ప్రొడక్షన్) కోర్సులు ఉన్నాయని తెలిపారు. ఇంతకుముందే కళాశాలకు కేటాయించబడిన వారు సెల్ఫ్ రిపోర్ట్ చేసుకోవాలని, లేనిచో వారు కళాశాల సీటును కోల్పోతారని తెలిపారు. అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో తప్పకుండా విద్యార్థులు చేరాలని కోరారు. విద్యార్థులు దోస్త్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే విధ్యార్థులు చేరాలని కోరారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన భీమాగోని మహేష్ గౌడ్



ఇబ్రహీంపట్నం, జూన్ 17 ( నగరనిజం ) : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లను బీసీ సంఘం నాయకులు భీమాగోని మహేష్ గౌడ్ మంగళవారం తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీని భోంద పెట్టడం ఖాయమని అన్నారు. బీసీల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లనకు గ్రామలలో బ్రహ్మరథం పడుతారని తెలిపారు. తెలంగాణ రాష్టంలో బీసీలు అందరు ఏకమై రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని కోరారు. ఆధిపత్య కులాల ఓట్లు బీసిలకు అవసరం లేదని హెచ్చరించారు. 75 ఏళ్లలో బీసిలను విద్య, ఉద్యోగ, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అణిచివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... వచ్చే ఎన్నికలలోపు బీసీలకు ఒక జెండా ఎజెండా ఒక రాజకీయ పార్టీ రాబోతుందని తెలిపారు. దమ్ముంటే అగ్రకుల నాయకులు బీసీల ఓట్లు అడగకండ ఎన్నికలలో పోటీచేసి గెలవాలని తీన్మార్ మల్లన్న సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల నాయకులంతా ఒక్కటి కావాలని, రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని ఆయన సూచించారు. అందుకు బీసీ బిడ్డలంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. తీన్మార్ మల్లన్నను కలిసిన వారిలో తదితరులున్నారు.

# మరణాన్ని జయించలేము రోగాన్ని జయించగలము




సరూర్నగర్/ నగర నిజం: 84 లక్షల జీవరాసులలో మానవజన్మ ఉత్తమమైనది ఉన్నతమైనది శ్రేష్టమైనది ఇది లభించడం ఒక వరం కానీ నేటి మానవుడు తన అజ్ఞానం చేత పాశ్చాత్త సంస్కృతిలో పడి తన ఆరోగ్యాన్ని ఆయుష్షుని చేతులారా కోల్పోతున్నాడు. ఆరోగ్యము ఆయుషే కాదు ఆనందం కూడా లేదు ఆనందమే కాదు ప్రశాంతత కూడా లేదు ఇటువంటి తరుణంలో భారతీయ ఋషులు మనకు అందించినటువంటి గొప్ప జీవన విధానమే యోగ విద్య ఈ యోగ సాధన ద్వారా మనిషి శారీరకంగానూ మానసికంగానూ ఆధ్యాత్మికంగానూ పరినతి చెందుతాడు తన వృత్తి వ్యాపారాలలో విజయం సాధించగలుగుతాడు. నేటి పోటీ ప్రపంచంలో మనిషి ఆరోగ్యవంతంగా జీవించడానికి మరొక మార్గమే లేదు. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి అన్నట్లు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అనారోగ్యం గురించి తెలుసుకొని దానిని దరిచేరనివ్వకుండా కాపాడుకోగలిగితే అంతకుమించిన అదృష్టమే మరొకటి లేదు అని ప్రముఖ యోగా గురువు స్వధర్మయోగి అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో భాగంగా సాధకులను ఉద్దేశించి తెలియజేశారు. ప్రతి కుటుంబంలోని స్త్రీ పురుషులు పిల్లలు అందరు కూడా రోజు ఒక 40 నిమిషాల సమయాన్ని కేటాయించగలిగితే వారు సంపూర్ణ ఆరోగ్యంగా జీవించడానికి చక్కటి మార్గదర్శకంగా యోగా నిలబడుతున్నది.

# రైతు క్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : పాండి పెంటయ్య కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు




పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి ఇందిరా గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పాండి.పెంటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వానకాలం రైతు భరోసా పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.6000/- విడుదల చేయడం జరిగింది.రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.
ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి,రైతులను రుణ విముక్తి చేశామని ఆయన గుర్తు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బిఆర్ఎస్ నాయకులకు కడుపు మంటగా ఉందని ఆయన విమర్శించారు. వరి వేస్తే నాడు ఉరి అన్నారని, కానీ ప్రజా ప్రభుత్వం లో వరి వేస్తే పండుగ అయిందని, సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ ఇచ్చి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం జరిగిందని, ప్రజా ప్రభుత్వం రైతును రాజును చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని ఆయన మండిపడ్డారు. అనంతరం ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి పాలభి శేఖం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ మాస్టర్ హై స్కూల్ లో 2025- 26 గాను అడ్మిషన్లు ప్రారంభం






నాగోల్/ నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ఆనంద్ నగర్ రోడ్ నెంబర్ 4 ఫత్తుల గూడా లో గల లిటిల్ మాస్టర్ హై స్కూల్ లో 2025- 26 గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్కూల్ నిర్వాహకులు మాట్లాడుతూ 2024- 25 గాను వెలువడిన ఎస్ఎస్సి ఫలితాల్లో తమ విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించారని అన్నారు. 600కు 576 మార్కులు రిత్విక్ హర్ష సాధించాడని తెలిపారు. ఇతర విద్యార్థులు అందరికీ 500 మార్కులకు పైగా వచ్చాయని వెల్లడించారు. మా వద్ద విద్య ఎంతో నాణ్యతగా, ఎంతో అనుభవం గల అధ్యాపకుల చేత ఎథికల్ గా, ఫ్రెండ్లీ టీచింగ్, పర్సనల్ కేరింగ్ ఉంటుందని పేర్కొన్నారు. విశాలమైన మైదానం ఉందని, క్రీడలు, కరాటే, సాంస్కృతిక కార్యక్రమాలు, ఏవి థియేటర్ తో రైమ్స్, ఇంగ్లీషులో కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తామని తెలియజేసారు. అలాగే 24 గంటలు సీసీ కెమెరా పర్యవేక్షణలో విద్య బోధన ఉంటుందని తెలిపారు. మాంటెసరి మెథడ్ లో టీచింగ్ బోడిస్తామని అన్నారు. బెస్ట్ కేర్ ఉంటుందన్నారు. ఆడుకోవడానికి మంచి అమ్యూజ్మెంట్ పార్క్ ఉంటుందన్నారు. దేశభక్తిని మెల్కొల్పే అంబియన్స్ తో స్కూళ్లంతా అలంకరించామని చెప్పారు. అయితే ఈ లిటిల్ మాస్టర్ హై స్కూల్లో విద్యా చాలా బాగా చెప్తారని, ఏదైనా డౌట్ వస్తే ఎంతో ఓపికతో ఫ్రెండ్లీగా నివృత్తి చేస్తారని ఈ స్కూల్లో చదవడం చాలా ఆనందంగా ఉందని అక్కడ చదివే విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మరిన్ని వివరాల కొరకు 7207208007, 9398908729,9701090729 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

# మోడీ పాలనలో అగ్రగామిగా నిలిచిన భారత్



మీర్పేట్ జూన్ 17 (నగర నిజం) : ఈ 11 ఏళ్ల కాలంలో దేశ వ్యాప్తంగా నరేంద్ర మోడి చేసిన అభివృద్ధి పథకాలు, సాధించిన ఆరి?క ప్రగతి ఫలాలను ప్రజలకు అందించి నరేంద్ర మోడీ సుపరిపాలన అందించారని మీర్పేట్ కార్పొరేషన్ లో నిర్వహించిన మండల సంకల్ప సభ సమావేశంలో బిజెపి నేతలు కొనియాడారు. భారతీయ జనతా పార్టీ మోదీ ప్రభుత్వ 11ఏళ్ల పాలనపై మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్లస్టర్ వన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి అధ్యక్షతన మండల సంకల్ప సభా కార్యక్రమ సమావేశం మీర్పేట్ లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజగోపాల్ గౌడ్ మాట్లాడుతూ 11 ఏళ్ల మోదీ పాలన సూపరిపాలనకు కేర్ ఆఫ్ అడ్రస్ అని, 2014 నుంచి ఇప్పటి వరకు దేశ అభివృద్ధిలో మోదీ తనదైన ముద్ర వేసి 2047 నాటికి భారత్ దేశం అభివృద్ధి చెందిన దేశంగా మొదటి స్థానంలో ఉండాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని ఈ 11ఏళ్లలో భారత్ అన్ని రంగాల్లో ఊహించని పురోగతి సాధించిందని, దేశ అభివృద్ధి, రక్షణ రంగం బలోపేతం విషయంలో ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలిచి వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని మోదీ పనిచేస్తున్న తీరు ప్రపంచానికే ఆదర్శనీయమని గత 60 ఏళ్లలో చేయలేని ఎన్నో అభివృద్ధి పనులు ఈ 11ఏళ్లలో చూపామని, తెలంగాణాలో ఈ 11 ఏళ్లలో 2లక్షల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం, మరో 2 లక్షలు కోట్లతో ప్రతిపాదనలు, 5వేల కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని 32 జిల్లాలకు జాతీయ రహదారితో అనుసంధానం, తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి 335 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్లు, 10వేల కిలోమీటర్లు డబ్లింగ్, ట్రిప్లింగ్, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కరీంనగర్ నిజామాబాదు లైన్ పనులు మొదలయ్యాని, తెలంగాణలో అతిపెద్ద రైల్వే టెర్మినెల్ చర్లపల్లి ఆధునికరణ, 580 కోట్లతో కాజిపేటలో రైల్వే మన్యుఫాక్చరింగ్ యూనిట్, రైల్వే బడ్జెట్లో తెలంగాణకు 5337 కోట్ల నిధుల మంజూరుతో అంతర్జాతీయ విమానాశ్రయాలకు ధీటుగా రైల్వే స్టేషన్ ల అభివృద్ధి, అమృత్ రైల్వేస్టేషన్ లలో భాగంగా వరంగల్, బేగంపేట్, కరీంనగర్ రైల్వేస్టేషన్ ల అభివృద్ధికి అడుగులు, ఉడాన్ స్కీం కింద వరంగల్ మామునూర్ కు విమానాశ్రాయం మంజూరు, రామప్ప దేవాలయనికి యునేస్కో గుర్తింపు, రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణ, అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం, మోదీ దూరదృష్టితో ఆర్థిక రంగంలో భారతదేశం సరికొత్త రికార్డు నమూదు చేయడం, కిసాన్ సమ్మాన్ నిధి కింద 11కోట్ల మంది రైతులకు రుణాలు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (వన్ నేషన్ వన్ రేషన్ కింద) ద్వారా ఇప్పటి వరకు 81 కోట్ల మందికి 5 కిలోల ఉచిత బియ్యం, ముద్ర లోన్స్ కింద 20 లక్షల వరకు రుణాలు 3 కోట్ల మంది మహిళలను లక్ష అధికారులను చేయాలన్న లక్ష్యంతో మహిళా సంఘాలకు 0 వడ్డీ రుణాలు ఇలా చెప్పుకుంటూ పోతే 11ఏళ్ల కాలంలో మాటల్లో చెప్పలేనంత అభివృద్ధిని చేసి ప్రధాని మోడీ చూపించారని తెలిపారు. ఈ సమావేశంలో మీర్పేట్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ కీసరి గోవర్ధన్ రెడ్డి మాజీ బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ, గాజుల మధు, సోమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు అభివృద్ధి పనుల్ని పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మీర్పేట్ జూన్ 17 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రముఖ పెద్ద చెరువును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి అధికారులతో కలిసి సందర్శించారు. చెరువు పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె సమీక్షించారు.చెరువును మూడు కిలోమీటర్ల మేర పాదయాత్రగా ఆమె వెల్లి అక్కడి సమస్యలను నేరుగా గుర్తించారు. బతుకమ్మ ఘాట్, వాకర్స్ కోసం ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్, స్ట్రీట్ లైట్స్, వాలీబాల్ కోర్ట్, క్రికెట్ గ్రౌండ్, చెరువు అందచందాల కోసం చేపట్టిన సుందరీకరణ పనుల పురోగతిని అధికారులతో కలిసి ఆమె సమీక్షించారు.చెరువుకు ఆనుకొని ఉన్న వైకుంతధామాల పరిస్థితిని కూడా పరిశీలించిన ఆమె, ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, డీ.ఈ. వెంకన్న, ఏఈ తదితర అధికారులు, కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, అర్కల భూపాల్ రెడ్డి, రాజ్ కుమార్, రామిడి రామిరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మదారి రమేష్, సిద్దాల అంజయ్య, పల్లె జంగయ్యగౌడ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ వీర రాఘవరెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, విజయలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE